తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
మంగళవారం
17 మార్చి 2026





# పచ్చని కాపురాల్లో చిచ్చు పెడుతున్న మద్యం

## జోరుగా బెల్ట్ షాపుల దందా

- గ్రామాల్లో ఏరులై పారుతున్న మద్యం
- 24 గంటలు అందుబాటులో మద్యం
- పత్తాలేని ఎక్సైజ్ అధికారులు



**ధారూర్ మార్చి 16(జనం సాక్షి) :**
మద్యం మహమ్మారి పచ్చని కుటుంబాలను చిన్న భిన్నం చేస్తుంది. ఊరూరా పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న బెల్ట్ షాపులు ప్రజల్ని ఆర్థికంగా దెబ్బతీస్తున్నాయి.పచ్చని సంసారాల్లో మద్యం భూతం చిచ్చు పెడుతుంది.మండలంలో గ్రామాలలో బెల్లు షాపుల దందా గుట్టుచప్పుడు కాకుండా కొనసాగుతున్న ట్లు స్థానికుల నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామాలలో కాలనీలలో అక్రమంగా మద్యం విక్రయా లు జోరుగా కొనసాగుతున్నా యి. అధికా రికంగా మండల కేంద్రంలో రెండు మద్యం దుకాణాలు ఉన్న ప్పటికి కొన్ని ఇళ్లలో చిన్న చిన్న కిరాణా దుకాణాల్లో బెల్లు షాపులు నడుస్తున్నాయని స్థానికులు అంటున్నారు.

**- రాత్రి వేళల్లో జోరుగా అక్రమ వ్యాపారం.**
ముఖ్యంగా రాత్రి సమయాల్లో ఈ అక్రమ మద్యం వ్యాపారం ఎక్కువగా జరుగుతున్నట్లు తెలుస్తోంది. కొంత మంది వ్యక్తులు మద్యం బాటిళ్లను పెద్ద మొత్తంలో కొనుగోలు చేసి గ్రామాల్లోని మద్యం ప్రియులకు 'నైంటీ,'క్వార్టర్‌లుగా విక్రయిస్తూ అధికలాభాలు పొందుతున్నారని ఆరోపణలు ఉన్నాయి.ఒక్కో బాటిల్ పై అధిక ధరలు వసూలు చేస్తూ బెల్టు దందాను లాభాల వ్యాపారంగా మార్చుకున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. మరికొందరైతే వివిధ రకాల మద్యం ఫుల్ బాటిల్ తీసుకువచ్చి 'నైంటీ'అమ్ముకుంటూ ఫుల్ బాటిల్‌లో మద్యం సగం అయి పోగానే తిరిగి అందులో నీళ్ల లేక చీప్ క్వాటర్లు కలుపుతున్నారని మద్యం ప్రియులు ఆరోపిస్తున్నారు.

**- యువత భవిష్యత్తుపై ప్రభావం.**
గ్రామాల్లో బెల్టు షాపులు పెరగడం వల్ల యువత మద్యానికి బానిసలుగా మారుతున్నారని గ్రామ పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.రోజువారీ కూలీ సంపాదనలో సగం మద్యానికే ఖర్చు చేస్తుండడంతో కుటుంబాల్లో ఆర్థిక ఇబ్బందులు తలెత్తుతున్నాయని మహిళలు అంటున్నారు.మద్యం మత్తులో ఇంట్లో చిన్న చిన్న గొడవలు జరుగుతుండటంతో కొన్ని చోట్ల కుటుంబ కలహాలు కూడా పెరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**- కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్.**
మండలంలో గ్రామాలలో విచ్చలవిడిగా కొనసాగుతున్న బెల్లు షాపుల దందాపై పోలీసులు,ఎక్సైజ్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.అక్రమ మద్యం విక్రయాలను పూర్తిగా అరికట్టి గ్రామాల్లో శాంతియుత వాతావరణం నెలకొల్పాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు.

**- సీసా వేరు...మందు వేరు..**
మండలంలోని కొన్ని గ్రామాల్లో కల్తీ మద్యం అమ్మకం జరుగుతున్నట్లు సమాచారం. మద్యం సీసా లేబుల్ ఒకటి ఉండగా అందులో మద్యం మాత్రం వేరే ఉంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.నిష్ణాతులైన వ్యక్తుల ద్వారా మద్యం సీసా మూతలు తీసి స్పిరిట్,తక్కువ ధర ఉన్న మద్యం అందులోకి పోస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇదంతా కొందరు బెల్ట్ షాప్ యజమానుల ఆధ్వర్యంలోనే జరుగుతు న్నట్లు ప్రచారం జరుగుతోంది.

**- పత్తా లేని ఎక్సైజ్ అధికారులు.**
మండలంలో బెల్ట్ షాపులు సంఖ్య రోజురోజుకి పెరుగుతోన్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు.బెల్ట్ షాపుల ఆగడాల్ని అరికట్టాల్సిన ఎక్సైజ్, పోలీసు శాఖ అంచనా మేరకు పని చేయట్లేదని షాపులు నిర్వహిస్తున్నారన్న పూర్తి సమాచారం ఎక్సైజ్ అధికారుల వద్ద ఉన్నప్పటికి చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.మామూళ్లు భారీగా అందుతుండ టం వల్లే ఉదాసీనత చూపెడుతున్నారని మండలంలో బాహాటంగానే విమర్శలు గుప్పిస్తున్నారు.

ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పుట్టగొడుగుల్లా వెలుస్తోన్న బెల్ట్ షాపుల పై చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆడపిల్లలు కోరుతున్నారు.

# 1వ వార్డులో డ్రైనేజీ వ్యవస్థకు మోక్షం




**కొందుర్గు, అక్టోబర్ 21 (జనంసాక్షి) :**
రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండల కేంద్రంలోని 1వ వార్డు ప్రజల డ్రైనేజీ కష్టాలకు ఎట్టకేలకు మోక్షం లభించింది. "మురికినీటి నరకం.. రోడ్డుపై ప్రవహిస్తు న్న మురికినీరు" అంటూ 'జనంసాక్షి' పత్రికలో ప్రచురితమైన కథనానికి స్థానిక యంత్రాంగం వెంటనే స్పందించింది. వార్డులో నెలకొన్న సమస్యపై పత్రికా కథనం అధికారులను, ప్రజాప్రతినిధులను కదిలించింది. సోమవారం 1వ వార్డులో డ్రైనేజీ నిర్మాణ పనులను పంచాయతీ సర్పంచ్ చౌడపురం ప్రభాకర్, వార్డు సభ్యులు కటికం వెంకటేష్ మరియు పాలక వర్గ సభ్యులు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రభాకర్ మాట్లాడుతూ.. గత కొంతకాలంగా డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారి మురికినీరు రోడ్లపైకి చేరుతుండటంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించామని, జనంసాక్షి కథనం సమస్య తీవ్రతను మరోసారి గుర్తుచేసిందని అన్నారు. వెంటనే నిధులు కేటాయించి పనులు మొదలు పెట్టామని, వీలైనంత త్వరగా నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. తమ సమస్యపై సానుకూలంగా స్పందించి పనులు ప్రారంభించినందుకు 1వ వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సమస్యను వెలుగులోకి తెచ్చిన 'జనంసాక్షి' పత్రికకు, స్పందించిన సర్పంచ్ మరియు పాలక వర్గానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఇతర వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## 6 గ్యారంటీల అమలులో
# కాంగ్రెస్ విఫలం

### రామచంద్ర రావు పిలుపుతో జవహర్‌నగర్‌లో ఆందోళన

- బీజేపీ నిరసన.. కాప్రా ఎమ్మార్వోకు వినతి పత్రం
- మహాలక్ష్మి, రైతు సాయం పథకాలు కాగితాలకే పరిమితం
- యువత నిరుద్యోగ భృతి, విద్యార్థి భరోసా కార్డులు అమలు లేదు
- గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్ పథకాలు అరకొరగా



## ఆపదలో ఉన్న మిత్రుడికి చేయూత



**యాచారం, మార్చ్ 16 (జనంసాక్షి):** నందివనపర్తి గ్రామానికి చెందిన జర్నలిస్ట్ ముచర్ల నాగేష్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగాయపడి ఇబ్రహీంపట్నంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న 2003-04 బ్యాచ్‌కి చెందిన పదోవ తరగతి మిత్రులు హాస్పిటల్‌లో పరామ ర్శించి వైద్య ఖర్చుల కోసం 10 వేల రూపాయల ఆర్థికసాయం అందజేశారు.

## మున్సిపల్‌లో పనిచేసే కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలి

### ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్




**నిజాంపేట్ మార్చి 16 (జనంసాక్షి):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్ సర్కిల్లో పని చేసే కార్మికులకు వెంటనే జీతాలు ఇవ్వాలని నిజాంపేట్ సర్కిల్ ప్రజావానిలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమ వారం వినతి పత్రం అందజేశారు. . అనంతరం ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ వేతనాల చట్టం ప్రకారం ప్రతి నెల 7వ తేదీ లోపు కార్మికులకు జీతాలు ఇవ్వాలి. కానీ నిజాంపేట్ సర్కిల్లో ఇప్పటివరకు జీతాలు ఇవ్వలేదని రెండు రోజుల్లో ఉగాది తరువాత రంజాన్ పండగలు వస్తున్నాయని కనుక వెంటనే కార్మికులకు జీతాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే నిజాంపేట్ సర్కిల్లో పని చేసే కార్మికులు గతంలో స్థానికంగా ఉన్న ప్రాంతాలలో పని చేసే వారు ఇప్పుడు వారు వేరే ప్రాంతాలకు మార్చారు. దాని వల్ల ఆరోగ్యం సరిగా లేని వారు, మోకాళ్ళ నొప్పులు ఉన్న వారు వేరే ప్రాంతాలకు వెళ్లి పని చేయలేరు కనుక వారికీ మిన హాయింపు ఇచ్చి వారికీ స్థానికంగా పని చేసుకునే విధంగా చర్యలు తీసుకో వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నిజాంపేట్ డివిజన్ కార్యదర్శి పొన్నకంటి దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

### సర్పంచ్ బుర్రి స్వప్న భూపాల్ రెడ్డి



**కేశంపేట, మార్చి 16 (జనంసాక్షి) :** గ్రామపంచాయతీ కార్మికులు గ్రామ ప్రజలకు చేస్తున్న సేవలు వెల కట్టలేనివని పోమాల్ పల్లి గ్రామ సర్పంచ్ బుర్రి స్వప్న భూపాల్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం గ్రామపంచాయతీ కార్మికులను సన్మానిం చారు. కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి పిపిఈ కిట్లను అందజేశారు. పెండింగ్ లో ఉన్న మూడు నెలల జీతాలను గ్రామపంచాయతీ నిధుల నుండి చెల్లించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... గ్రామ పరిసరాల పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమించే కార్మికులను సన్మానించడం సంతోషం గా ఉందన్నారు. గ్రామ వీధులు పరిశుభ్రంగా ఉండేలా విధులు నిర్వహిం చాలని కార్మికులకు సూచించారు. అనంతరం నర్సరీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బుర్రి భూపాల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ధనుంజయ, చాకలి అలివేలు కృష్ణయ్య, పెబ్బే రాములమ్మ బాలయ్య, చింతకింది జంగయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ జంగయ్య పాల్గొన్నారు.

# అదాని కోసమే ట్రంప్ భజన చేస్తున్న మోడీ

### సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారీ



**అబ్దుల్లాపూర్ మెట్ (జనంసాక్షి):** అమెరికలో అదాని గ్రూప్స్ పైన నమోదు చేసిన కేసులో నుండి పెట్టుబడి దారుడు అదాని ని కాపాడటం కోసమే దేశ ప్రధాని నరేంద్ర మోడీ అమెరికా భజన చేస్తు ట్రంప్ ముందు మోకారిల్లడని భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆందోజు రవీంద్ర చారీ అన్నారు.ఇరాన్ పైన అమెరికా , ఇజ్రాయిల్ చేస్తున్న ఏక పక్ష యుద్దానికి నిరసనగా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అబ్దుల్లాపూర్ మెట్ మండల సమితి ఆధ్వర్యంలో మండల కార్యదర్శి అజ్మీరా హరిసింగ్ నాయక్ అధ్యక్షతన సోమవారం నాడు మెట్టు మండల తహసీల్దార్ కార్యాలయం ధర్నా నిర్వహిం చారు.ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారీ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డిలు హాజరు అయ్యా రు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆందోజు రవీంద్ర చారీ మాట్లాడుతూ గత కొంత కాలంగా ఇరాన్ మరియు అమెరికా,ఇజ్రాయిల్ యుద్ధం కారణంగా మన దేశంలో గ్యాస్ ధరలు అధికంగా పెరిగాయి. వంట గ్యాస్ సిలిండర్ పైన 60రూ"లు ,కమర్షియల్ సిలిండర్ పైన 100 కి పైగా పెంచి సామాన్య జనాలపైన ఆర్థిక భారం మోపుతున్నా రని మండిపడ్డారు. భారత దేశ మిత్ర దేశం అయిన ఇరాన్ పైన దాడి చేసి ఆ దేశాధినేత ఖమేని ని క్రూరంగా హత్య చేసిన ఇజ్రాయిల్ , అమెరికా నియంత పోకడాలను ఖండించకుండా మోడీ ఇప్పటికి కూడా అమెరికా అధ్యక్షులు ట్రంప్ భజనే చేస్తున్నారని మండిపడ్డారు.ప్రజల అవసరా లను ఆసరాగా చేసుకొని కొంత మంది దళారీలు డబ్బు రబడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. యుద్ధం పైన ఖమేని హత్య పైన కనీసం స్పందించిన అసమర్థత ప్రధాని ఈ నరేంద్ర మోడీ అని అన్నారు. ఈ సందర్భంగా ముత్యాల యాది రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర పోరాటంలో కనీసం ఏ ఒక్క అర్ఎస్ఎస్ కార్యకర్త కూడా పాల్గొ నలేదని మండిపడ్డారు.బీజేపీ అధికారంలో వచ్చాకే హిందుల పైన ఆదివాసుల పైన దళితుల పైన దాడులు పెరిగాయాని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే ఇరాన్ పైన అమెరికా,ఇజ్రాయిల్ చేస్తున్న దాడి వెంటనే అపివేసి శాంతిని నెలకొల పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బతి లక్ష్మణ్ అబ్దుల్లాపూర్ మెట్టు మండల కార్యదర్శి అజ్మీరా హరిసింగ్ నాయక్ సిపిఐ నాయకులు అరుణ,నవనీత, రవి,దౌల రాములు, ఈశ్వర్, యదగిరి, మదు, సైదలు ముదిరాజ్,ఖైరగోని రాజు గౌడ్,గణేష్, రమేష్,రవి,రమేష్ నాయక్, గోపి, దేవమ్మ, క్రాంతి,లక్ష్మి వీరేష్, సుధాకర్, రాములు, అడవయ్య, శ్రీను,పాండు,రేణుక, కావేరి,నీలా, అనుష, తదితరులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో రోడ్డు మరమ్మతులు

### మాజీ ఉపసర్పంచ్: బొల్లారం ఇంద్రసేనారెడ్డి



**శంకర్ పల్లి, మార్చి 16 (జనంసాక్షి):** శేరిగూడ పోచమ్మ ఆలయం నుండి కంచర్ల గూడ బీటి రోడ్డు వరకు రోడ్డు గుంతల మయంగా కావడంతో శేరిగూడ గ్రామ మాజీ ఉపసర్పంచ్ బొల్లారం ఇంద్రసేనారెడ్డి తన సొంత నిధులు దాదాపుగా 3,50,000/- రూపాయలతో (800మీటర్లు ) రోడ్డు పనులకు సోమవారం సర్పంచ్ బొల్లారం నివేదిత ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్య ంలో రోడ్డు పనులకు మరమ్మతులు చేపట్టారు.ఈ సందర్భంగా రోడ్డు పనుల కు మరమ్మత్తులు చేపట్టిన ఇంద్రసేనారెడ్డిని శేరిగూడ,కొండకల్ గ్రామస్తులు పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాధవి రాజేందర్,వార్డు సభ్యులు కవితకృష్ణ గౌడ్, శంకర్,కుమ్మరి నవీన్ కుమార్, మైలవరం సుజాత మల్లేష్, పి.విట్టలయ్య,కే రాఘవేందర్ రెడ్డి,పెద్ద గొల్ల చంద్రశేఖర్, నాయకులు సన్నల్లి మురళి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉచిత గాలి కుంటు నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

### గోవిందాపూర్ గ్రామ సర్పంచ్ కృష్ణవేణి గోవింద్ యాదవ్

**మోమిన్ పేట (జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వం ద్వారా ఇచ్చే ఉచిత గాలి కుంటు నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలని, గోవిందాపూర్ గ్రామ సర్పంచ్ గొల్ల కృష్ణవేణి గోవింద్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని గోవిందాపూర్ గ్రామంలో పశు వైద్యాధికారిని డాక్టర్ గీత, గ్రామంలోని పశువులకు 92 పశువులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాలను వేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది గ్రామస్తులు ఉన్నారు.



## గ్రామపంచాయతీ సిబ్బందికి సన్మానం



**మర్పల్లి (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణను పురస్కరించుకొని గ్రామపంచాయతీ సిబ్బందికి గ్రామ సర్పంచ్ రామేశ్వర్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానం చేశారు. మర్పల్లి గ్రామ పంచాయతీలో కార్యాలయ ఆవరణలో వారికి శాలువతో సత్కరించి, వారికి నెలకు సరిపడా నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామేశ్వర్ మాట్లాడుతూ ఎండనక, వాననక గ్రామాన్ని శుభ్రం చేసే కార్మికుల శ్రమను గుర్తించి వారిని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి గ్రామాభివృద్ధికి వారి వంతు కృషి చేస్తున్నార న్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొప్పుల ప్రభు, గ్రామ కార్యదర్శి లక్ష్మీకాంత్, మాజీ ఎంపీటీసీ శేఖర్ యాదవ్, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## ప్రజల మౌలిక వసతుల పరిష్కరించటం ఎల్లవేళలా కృషి



**నిజాంపేట (జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ సర్కిల్ 59 గండి మైసమ్మ పరిధి 294 డివిజన్ డబుల్ బెడ్ రూమ్ సముదాయంలో తాగునీటి విషయంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యపై డబల్ బెడ్ రూమ్ కాలనీ వాసులు కాంగ్రెస్ పార్టీ నాయకులు బికెఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు బొంగునూరి కిషోర్ రెడ్డి ని కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యంగా తాగునీటి సమస్యను వారి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి ఆయన తన బికెఆర్ ఫౌండేషన్ ద్వారా బోర్ వేయించి ప్రజలకు అందుబాటులో తీసుకురా వడం జరిగింది. సంతోషం వ్యక్తం చేసిన కాలనీ ప్రజలు కిషోర్ రెడ్డి కి కృతజ్ఞ తలు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి వస్తే సమస్య పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తానని అదేవిధంగా ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ ఆర్ సాదు యాదవ్ డబల్ బెడ్ రూమ్ జనరల్ సెక్రెటరీ నాగేష్ సంతోష్ పాషా భాస్కర్ మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రపంచ శాంతి కోసం కలిసికట్టుగా పోరాడాలి

- పెంచిన గ్యాస్ ధరలు తక్షణమే తగ్గించాలి
- సామిడి శేఖర్ రెడ్డి




**హయత్ నగర్, మార్చి 16 (జనంసాక్షి):** పెరిగిన వంట గ్యాస్, పెట్రోల్, నిత్యావసరాల ధరలకు వ్యతిరేకంగా భారత కమ్యూనిస్టు పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో సోమవారం హయత్‌నగర్ తహశీల్దార్ కార్యాలయం వద్ద హయత్ నగర్ మండల సహాయ కార్యదర్శి మర్రి శోభన అధ్యక్షతన భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సీపీఐ ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి కామ్రేడ్ సామిడి శేఖర్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా సామిడి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ అమెరికా, ఇజ్రాయెల్ దేశాల యుద్ధోన్మాదం కేవల ం ఆ దేశాలకే కాదు, యావత్ ప్రపంచానికే అతి పెద్ద ముప్పుగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. యుద్ధాల ద్వారా ప్రపంచ దేశాలను భయపెట్టి, తమ గుప్పిట్లో పెట్టుకోవాలని అమెరికా సామ్రాజ్యవాద కుట్రలు చేస్తోందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వంపై, కార్పొరేట్ కంపెనీల దోపిడీపై ఆయన తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకప్పుడు రూ. 400 ఉన్న వంట గ్యాస్ ధరను మోదీ ప్రభుత్వం ఇప్పటికే రూ. 1000కి చేర్చిందని, ఇప్పుడు అమెరికా–ఇజ్రాయెల్ యుద్ధాన్ని సాకుగా చూపిస్తూ రాత్రికి రాత్రే మరో రూ. 60 పెంచి సామాన్యుడి నెత్తిన పెద్ద గుదిబండ మోపారని విమర్శించారు. సామాన్యుల రక్తం తాగుతూ వసూలు చేస్తున్న ఈ అదనపు డబ్బు నేరుగా కార్పొరేట్ చమురు కంపెనీల జేబుల్లోకే వెళ్తోందని ఆరోపించారు. ప్రభుత్వాలు దళారుల కొమ్ముకాయడం ఆపకపోతే, రాబోయే రోజుల్లో పెట్రోల్, డీజిల్ సహా నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని తాకడం ఖాయమని ఆందోళన వ్యక్తం చేశారు. యావత్ మానవాళికి నష్టం చేకూర్చే ఈ యుద్ధాన్ని తక్షణమే ఆపాలని, ప్రపంచ శాంతి కోసం అన్ని దేశాలు కలిసికట్టుగా పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల భజన మాని, మన దేశ ప్రజల ప్రయోజనాల కోసం నోరు విప్పాలని, అంతర్జాతీయ వేదికలపై "ప్రపంచ శాంతి"ని డిమాండ్ చేయాలని స్పష్టం చేశారు. పెంచిన రూ. 60 గ్యాస్ ధరను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయాలపై అధికారులతో, ప్రభుత్వాలతో చర్చించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ హయత్‌నగర్ మండల తహశీల్దార్ జానకికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ కార్యదర్శి బోయపల్లి రాములు గౌడ్, ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సామిడి వంశీ వర్ధన్ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు బొంగు అరుణ్ కుమార్ గౌడ్, సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు ఆంజనేయులు, డి హెచ్ పి ఎస్ ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి పాల్వాయి సురేందర్, ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ హయత్ నగర్ మండల కార్యదర్శి కొప్పుల సరిత, డి హెచ్ పి ఎస్ హయత్ నగర్ మండల కార్యదర్శి మండ ఆదిలక్ష్మి, హయత్ నగర్ మండల సోషల్ మీడియా కార్యదర్శి ఏషమళ్ళ మమత, వివిధ శాఖా కన్వీనర్లు అనిత, సౌజన్య, కళ్యాణి, సౌజన్య, సుజాత, పద్మ, బాలరాజు, చంటి వెంకట్, అంకన్న, సోమన్న, రమేష్, సామేలు, ప్రజాసంఘాల నాయకులు, సోషల్ మీడియా వారియర్స్, ప్రజానాట్యమండలి, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్‌హెచ్‌ఓ



**ఉప్పల్, (జనంసాక్షి):** పోలీసు బదిలీలలో భాగంగా ఉప్పల్ పోలీస్ స్టేషన్‌కు నూతన స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌ఓ)గా సీవీ నియమితులయ్యారు. మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ నోటీసు మేరకు ఈ నియామకం జరిగినట్లు అధికారులు తెలిపారు. ఇప్పటి వరకు ఉప్పల్ ఎస్‌హెచ్‌ఓగా విధులు నిర్వహించిన భాస్కర్ ను బదిలీ చేసినట్లు సమాచారం. నూతన ఎస్‌హెచ్‌ఓగా బాధ్యతలు స్వీకరించిన సీవీ, స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలు కాపాడటానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఎదురైనా పోలీసులను సంప్రదించాలని, చట్ట విరుద్ధ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌హెచ్‌ఓ స్పష్టం చేశారు.

## రంజాన్ పండుగ మత సామరస్యానికి, ఐక్యతకు ప్రతీక

### మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్

**కొడంగల్ ,(జనంసాక్షి):** కోడంగల్ మున్సిపాలిటీలో రంజాన్ పండుగను పురస్కరించుకుని ప్రభుత్వం మంజూరు చేసిన రంజాన్ కిట్లను సోమవారం మున్సిపల్ కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్, వైస్ చైర్మన్ శంకర్ నాయక్ కౌన్సిలర్లు పాల్గొన్నారు. పట్టణంలోని 12 వార్డుల్లో నివసిస్తున్న ముస్లిం సోదరులకు రంజాన్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్ మాట్లాడుతూ రంజాన్ పండుగ మత సామరస్యానికి, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. రంజాన్ పండుగను అందరూ ఆనందంగా, కలిసిమెలిసి జరుపుకోవాలని సూచిం చారు. ముస్లిం సోదరుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. అనంతరం ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్, స్థానిక మైనార్టీ సోదరులు, యువకులు పాల్గొన్నారు.



## రైల్వే సర్వీసుల క్రమబద్ధీకరణ



**హైదరాబాద్, (జనంసాక్షి):** ప్రయాణికుల సౌకర్యార్థం కాచిగూడ నుంచి నడిచే మూడు ప్రత్యేక రైళ్లను రైల్వే శాఖ క్రమబద్ధీకరించినట్లు అధికారు లు తెలిపారు. ఈ ప్రత్యేక రైళ్లను ఇకపై రెగ్యులర్ సర్వీసులుగా నిర్వహిం చనున్నట్లు వెల్లడించారు. కాచిగూడ – ట్యుటికోరిన్ – కాచిగూడ (17165/17166): ఈ రైలు ప్రతి సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు కాచిగూడ రైల్వే స్టేషన్ నుంచి బయలుదేరి మంగళవారం సాయంత్రం ట్యుటికోరిన్ చేరుతుంది. తిరుగు ప్రయాణంలో ట్యుటికోరిన్ నుంచి బయలుదేరి తదుపరి రోజు కాచిగూడకు చేరుకుంటుంది. ఈ రైలు మార్గమధ్యంలో ముఖ్యమైన పలు స్టేషన్లలో ఆగుతూ ప్రయాణికులకు సేవలు అందించనుంది. రైల్వే శాఖ తీసుకున్న ఈ నిర్ణయం వల్ల దక్షిణ భారత రాష్ట్రాలకు వెళ్లే ప్రయాణికులకు మరింత సౌలభ్యం కలగనుందని అధికారులు పేర్కొన్నారు.

## గాయపడ్డ జర్నలిస్టు నాగేష్‌కు ఇబ్రహీంపట్నం సీఐ ఆర్థిక సహాయం

**ఇబ్రహీంపట్నం, (జనంసాక్షి):** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బిగ్ టివి రిపోర్టర్ ముచ్చర్ల నాగేష్ ఇటీవల న్యూస్ కవరేజ్ కోసం వెళ్లి వస్తుండగా రోడ్డు ప్రమాదంలో కాలు విరిగింది. నిరుపేద కుటుంబానికి చెందిన నాగేష్ పరిస్థితిని గూర్చి టియుడబ్ల్యూజే (హెచ్ 143) యూనియన్ నాయకుల విజ్ఞప్తి మేరకు పరిస్థితిని అర్థం చేసుకున్న ఇబ్రహీంపట్నం సీఐ మహేందర్ రెడ్డి మానవ దృక్పథంతో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రంలోని లిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రిపోర్టర్ నాగేష్ ను పరామర్శించి ఆయనకు 25,000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రామకృష్ణ, టీయూడబ్ల్యూజే (హెచ్ 143) నియోజకవర్గ అధ్యక్షులు సురమోని సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి చెరుకూరి రాజు, సురమోని బాబు, హనుమంతు సుదర్శన్, మొలుగు శ్రీను, కిషన్, గోవర్ధన్, సైదులు ఇతర యూనియన్ సభ్యులు పి.వెంకటేష్ పి.క్రాంతి, కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**యాచారం, (జనంసాక్షి):** గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజల అనారోగ్యం దృష్ట్యా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని సర్పంచ్ నీలం ఝాన్సీ రమేష్ చెప్పారు. తాడిపర్తిలో ఎల్బీనగర్ కామినేని ఆస్పత్రి సౌజన్యంతో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సర్పంచ్ ప్రారంభించారు. బీపీ, షుగర్, మోకాళ్ల నొప్పులు, దగ్గు, నడుము నొప్పులు, కళ్ళ సమస్యలు ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న దాదాపు 100 మందికి పైగా ఉచిత వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకున్నారు. పరీక్షలు నిర్వహించుకున్న వారికి ఉచిత మందులు పంపిణీ చేశారు. శిబిరంలో పాల్గొన్న ప్రజలకు వివిధ వైద్య విభాగాల నిపుణులచే ఆరోగ్య సంబంధిత సలహాలు, సూచనలు అందజేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రి నిర్వాహకులు ముందుకు రావడం హర్షనీయమన్నారు. ఉచిత వైద్య శిబిరాలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య సేవ శిబిరాలను ఆసుపత్రి నిర్వాహకులు మరింత విస్తృతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆసుపత్రి నిర్వాహకులు, వైద్య బృందం పాల్గొన్నారు.

## చన్వెల్లి గ్రామ పంచాయతీ సిబ్బందికి ఘన సన్మానం



**చేవెళ్ల, మార్చి 16 (జనంసాక్షి):** చేవెళ్ల మండల పరిధిలోని చెన్వెల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ సిబ్బందిని సోమవారం ఘనంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధి, పారిశుధ్య కార్యక్రమాల్లో నిబద్ధతతో పనిచేస్తున్న సిబ్బందిని గుర్తిస్తూ ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ గుండన్నగారి ప్రభాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ పట్లన్నగారి దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ అభివృద్ధిలో పంచాయతీ సిబ్బంది చేస్తున్న సేవలను వారు కొనియాడుతూ, భవిష్యత్తులో కూడా ఇదే విధంగా ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు జంగం స్వాతి, కుమ్మరి అఖిల, కొంపల్లి సులోచన, సోమ సందీప్ రెడ్డి, ఎండి రఫీక్, కురవ మంజుల, పంచాయతీ కార్యదర్శి ఎన్.దేవదాస్, ఎంపీడబ్ల్యు వర్కర్స్ రంగారెడ్డి, జ్ఞానేశ్వర్ చారి, వెంకటయ్య, పోచయ్య, బాలరాజ్, శ్రవంతి, కమలమ్మ పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డు వద్ద ఇందిరమ్మ క్యాంటీన్ ఏర్పాటు చేయాలి

### ఐఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్



**కుత్బుల్లాపూర్ (జనంసాక్షి):** జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని చెత్త డంపింగ్ యార్డు వద్ద ఇందిరమ్మ క్యాంటీన్ ఏర్పాటు చేయాలని ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధా న కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ కోరారు. ఈ మేరకు సోమవారం చింతల్ సర్కిల్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో మేనేజర్ నర్సింగ్ రావు కు వినతిపత్రం అందజేశారు. జగద్గిరిగుట్ట చెత్త డంపింగ్ రాంకీ సంస్థ ప్రతిరోజు చిత్త సేకరణ రిక్షా కార్మికులు ఉదయము ఐదు గంటలకు వాడవాడ తిరిగి చెత్త తీసుకొని వచ్చి డంపింగ్ యార్డులో ప్రాసెసింగ్ వేయుటకు మధ్యా హ్నం రెండు గంటలు పడుతుందన్నారు. చిత్త సేకరణ కార్మికుల ఆకలి తీర్చడ ం కోసం ఇందిరమ్మ క్యాంటీన్ ఏర్పాటు చేయాలని కోరారు. కార్మికులలో అధికంగా ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలు ఉన్నారని వీరికి డంపింగ్ యార్డ్ వద్ద తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఐదు రూపాయల భోజనం ఇందిరమ్మ కాంటీన్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక నాయకులు టీ.రవి, శంకర్ , కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## వాహన దొంగలను అరెస్ట్ చేసిన ఓయూ పోలీసులు



సికింద్రాబాద్ (జనంసాక్షి) : ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పోలీసులు ద్విచక్ర వాహనాలను దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ఫిర్యాదుదారు చిరుమల్ల రాజ్ కుమార్ అనే సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ తన ద్విచక్ర వాహనం దొంగిలించబడినట్లు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విచారణలో భాగంగా అరోల్ల భరత్ (24), దామెర కార్తిక్ (22) అనే ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడు అరోల్ల భరత్ సిద్దిపేటకు చెందినవాడు కాగా ప్రస్తుతం హైదరాబాద్‌లోని తార్నాక ప్రాంతంలో నివసిస్తూ ఒక ప్రైవేట్ కంపెనీలో డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. మరో నిందితుడు దామెర కార్తిక్ నాచారం ప్రాంతానికి చెందినవాడిగా పోలీసులు తెలిపారు. నిందితులు చెడు అలవాట్లకు బానిసలై సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఇళ్ల ముందు, షాపుల ముందు లేదా రోడ్డు పక్కన పార్క్ చేసిన ద్విచక్ర వాహనాల తాళాలు విరగగొట్టి దొంగతనాలకు పాల్పడేవారని వెల్లడించారు. ఈ క్రమంలో వారు హీరో గ్లామర్, హోండా ఆక్టివా, హోండా డియో వంటి మూడు వాహనాలను దొంగిలించినట్లు గుర్తించారు. పోలీసులు నిందితుల వద్ద నుంచి మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## ఎస్సీ నిరుద్యోగులకు దరఖాస్తులకు ఆహ్వానం

రంగారెడ్డి జిల్లా/రాజేంద్రనగర్ (జనంసాక్షి): రంగారెడ్డి జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవ సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్, కొంగరకలాన్ ఆధ్వర్యంలో ఎస్సీ కార్యాచరణ ప్రణాళిక 2025--26 కింద నిరుద్యోగ యువతకు, రైతులకు పలు పథకాలను అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ తెలిపారు. ఈ ప్రణాళికలో భాగంగా రవాణా రంగం కింద ఎలక్ట్రిక్ టూ వీలర్, త్రీ వీలర్ వాహనాలను నిరుద్యోగ యువతి, యువకులకు అందించనున్నారు. అలాగే వ్యవసాయ పథకం కింద అర్హులైన రైతులకు సోలార్ పంపు సెట్స్ మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ పథకాల కోసం ఆసక్తి గల ఎస్సీ అభ్యర్థులు ఓబీఎంఎంఎస్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు నమోదు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకునే వారికి ఆధార్ కార్డు, రేషన్ , ఫుడ్ సెక్యూరిటీ కార్డు, కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం, డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల కోసం గిగ్ కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని, సంబంధిత ధృవీకరణ పత్రం సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. సోలార్ పంపు సెట్స్ కోసం కనీసం రెండు ఎకరాల భూమి ఉండాలి. బోర్‌వెల్, నీటి లభ్యతపై గ్రామ కార్యదర్శి ధృవీకరణ పత్రం సమర్పించాల్సి ఉంటుంది. వికలాంగులైతే సదరం సర్టిఫికేట్ ఇవ్వాలి. దరఖాస్తు ప్రక్రియ మార్చి 17 నుండి ప్రారంభమవుతుందని, టిజిఓబిఎంఎంఎస్. సిజిజి.జిఓవి.ఇన్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని అధికారులు తెలిపారు.

## మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి:రాజేష్ రెడ్డి

### మైనార్టీలకు రంజాన్ తోఫాలు అందజేత

బొంరాస్ పేట, (జనంసాక్షి): మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి అన్నారు. సోమవారం రంజాన్ కానుకగా సీఎం రేవంత్ రెడ్డి పంపిన తోఫా లను బొంరాస్ పేట,బురాన్ పూర్ గ్రామాలలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నర్సింలు గౌడ్,ఆయా గ్రామాల సర్పంచులు వీరేశలింగం,సుదర్శన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వెంకట్ రాములు గౌడ్,జయకృష్ణ,మల్లేష్, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.



## మహిళల కోసం కై ఇండియా ప్రత్యేక ఫేస్ రేజర్‌ను

ఖైరతాబాద్, (జనంసాక్షి) : వ్యక్తిగత గ్రూమింగ్ ఉత్పత్తుల రంగంలో ప్రముఖ సంస్థ అయిన కై ఇండియా మహిళల కోసం ప్రత్యేకంగా రూపొందించిన కాన్ ఫేస్ రేజర్‌ను అందిస్తోందని కై ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ కేయిజీరో టాకసాగో సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ జపాన్ నైపుణ్యం, 117 ఏళ్ల అనుభవంతో రూపొందించిన ఈ ఉత్పత్తి మహిళలకు ముఖంపై ఉన్న రోమాల ను తక్కువ సమయంలోనే సుల భంగా, సురక్షితంగా తొలగించుకునేలా సహాయ పడుతుందన్నారు. ఈ రేజర్‌తో షేవింగ్ చేసిన తర్వాత చర్మం మృదు వుగా, మెత్తగా, శుభ్రంగా ఉండే అనుభూతి కలుగుతుందని తెలిపారు. కాన్ ఫేస్ రేజర్లో పిటిఎఫ్ఈ క్రోమియం కోటింగ్ కలిగిన స్టెయిన్లెస్ స్టీల్ బ్లేడ్ ఉపయోగించారని, ఇది ఘర్షణను తగ్గించడంతో పాటు బ్లేడ్ ఎక్కువకాలం పదును కోల్పోకుండా, తుప్పు పట్టకుండా ఉండేందుకు సహాయ పడు తుందన్నారు. జపాన్ నైపుణ్యంతో రూపొందించిన కై ఉత్పత్తులు రోజువారీ గ్రూమింగ్‌ను మరింత సులభం చేయడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ ఉత్పత్తులన్నింటిలోనూ కై ప్రత్యేక నైపుణ్యం, ఖచ్చితత్వం ప్రతిఫలిస్తుందని తెలిపారు.

## శివరాంపల్లిలో రహదారి సమస్య వెంటనే పరిష్కరించాలి

### బీజేపీ నాయకుడు సామ రాహుల్ రెడ్డి



రాజేంద్రనగర్, (జనంసాక్షి): శివరాంపల్లి గ్రామంలోని డిఎంహెచ్ఓ కార్యాలయం పక్కన నుంచి శిశుమందిర్ పాఠశాల వరకు ఉన్న రహదారి దుస్థితిపై బీజేపీ నాయకుడు సామ రాహుల్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గత సంవత్సరం నుంచి రహదారి దెబ్బతిన్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. రహదారి పక్కన చెత్త, నిర్మాణ వ్యర్థాలు, మురుగు నీరు పేరుకుపోయి ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సమస్యపై పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినప్పటికీ చర్యలు తీసుకోలేదని ఆయన అన్నారు. వెంటనే రహదారి శుభ్రపరచడం, డ్రైనేజ్ ఏర్పాటు చేయాలని, రహదారి మరమ్మత్తులు చేయాలని జిహెచ్ఎంసి అధికారులను ఆయన డిమాండ్ చేశారు.

## స్థానిక సమస్యలపై ఎంఆర్ఓకు వినతిపత్రం అందజేసిన బీజేపీ నాయకులు



ఉప్పల్, మార్చి 16 (జనంసాక్షి): బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు, జిల్లా పార్టీ సూచనలతో ఉప్పల్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు మారినేని ఫణీంద్ర ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై సోమవారం ఉప్పల్ మండల రెవెన్యూ అధికారి (ఎంఆర్ఓ)కు, డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మారినేని ఫణీంద్ర మాట్లాడుతూ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చినా వాటిలో చాలా వరకు ఇప్పటికీ అమలు కాలేదని విమర్శించారు. ముఖ్యంగా యువతకు జాబ్ క్యాలెండర్ విడుదల, నిరుద్యోగ భృతి, వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులకు పెన్షన్ల పెంపు, కళ్యాణ లక్ష్మి, పేదలకు గృహ నిర్మాణ పథకం, రైతులకు రైతు భరోసా, భూ సమస్యల పరిష్కారం వంటి అంశాలు ఇప్పటికీ అమలు కాలేదని పేర్కొన్నారు. ప్రభుత్వంపై నమ్మకం ఉంచి ఓటు వేసిన ప్రజలు ప్రస్తుతం తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. అలాగే నివాస, ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాల జారీకి తీవ్ర జాప్యం జరుగుతోందని, జీహెచ్ఎంసీ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ, మౌలిక సదుపాయాలు, వీధి దీపాల నిర్వహణ వంటి ప్రాథమిక సేవలు సరిగా అందడం లేదని అన్నారు.

## దామగుండం జాతరలో

### ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



పూడూరు (జనంసాక్షి): పూడూరు దామగుండం జాతరలో మద్గుల్ చిట్టెం పల్లి గ్రామానికి చెందిన ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో దామ గుండం జాతరకు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం చేశారు కడుపునిండా భోజనం తిన్న భక్తులు ఆనందోత్సవాలతో జాతర జరుపుకున్నారు పూజారులు జాతరకు వచ్చిన భక్తులకు భక్తి శ్రద్ధా లతో తీర్థం ప్రసాదం ఇచ్చి ఆశీర్వదించారు ఇందులో ఛత్రపతి శివాజీ యూత్ నాగరాజు శ్రీకాంత్ మేడిపల్లి శ్రీను నర్సింలు రాజు శ్రీకాంత్ శంకర్ భూపతి శ్రీను శుద్ధ గళ్ళ రాజు గ్రామ ప్రజలు అందరూ కలిసి దామగుండం జాతర ఆనందోత్సవాలతో భక్తి శ్రద్ధాలు నిర్వహించుకొని సోమవారం రోజున అన్నదానం చేశారు ఎందుకు గ్రామ ప్రజలు ఉగాది పండుగను పురస్కరించుకొని కొన్ని కొన్ని కార్యక్రమాలకు ఇలాంటి అన్నదాన కార్యక్రమాలు చేస్తామని ఛత్రపతి శివాజీ యూత్ వారు తెలిపారు

## ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



యాచారం, (జనంసాక్షి): అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా యాచారం మండల కేంద్రంలో పి ఆర్ జి ఫౌండేషన్ అధ్యక్షులు రవీందర్ గుప్త ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం వద్ద గాంధీ విగ్రహానికి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రవీందర్ గుప్త మాట్లాడుతూ ... పొట్టి శ్రీరాములు మహాత్మా గాంధీ ఆలోచనలకు ప్రేరణగా పనిచేసిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడని తెలిపారు. కుల, మత, వర్గ భేదాలు లేకుండా సమాజంలో సమానత్వం నెలకొల్పాలనే సంకల్పంతో ఆయన జీవితాంతం కృషి చేశారని పేర్కొన్నారు. భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటుకు ఆయన 58 రోజుల పాటు అమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేసిన విషయం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. ఆయన త్యాగం ఫలితంగానే ఆంధ్ర రాష్ట్రం అవతరించిందని గుర్తు చేశారు. మరియు రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు విషంశెట్టి సంతోష్ గుప్త , మాట్లాడుతూ.. మహనుభావుడు, త్యాగశీలి అమరజీవి పొట్టి శ్రీరాములు అని అన్నారు. పొట్టి శ్రీరాములు త్యాగం, స్ఫూర్తి యావత్ తెలుగు జాతికి ఆదర్శమని తెలిపారు. 58 రోజుల కఠోర ఉపవాస దీక్ష అనంతరం పొట్టి శ్రీరాములు తుది శ్వాస విడిచారన్నారు.అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగఫలమే ఆంధ్ర రాష్ట్ర అవతరణ అని చెప్పుకొచ్చారు. తెలుగు ప్రజల కోసం తన ప్రాణాన్ని తృణప్రాయంగా వదిలిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు నాళ్ళ మురళీకృష్ణ, ప్రొద్దుటూరి. సురేందర్ గుప్త , రామాచారి, మహేష్ ,రాజు తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రమైన పరిసరాలు మన అందరి ఆరోగ్యానికి రక్షణ

### మున్సిపల్ చైర్ పర్సన్ సమతావెంకట్ రెడ్డి

చేవెళ్ల, (జనంసాక్షి): పరిశుభ్రమైన పరిసరాలు మన అందరి ఆరోగ్యాన్ని కాపాడుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ కాసుల రాము గౌడ్, కౌన్సిలర్లు బందారి శైలజాఆగిరెడ్డి, మద్దెల శ్రీనివాస్ పర్యటించారు. కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వార్డులో ప్రత్యేక పారి శుద్ధ్య కార్యక్రమం చేపట్టి చెత్తాచెదారం తొలగించి వార్డును శుభ్రపరిచారు. ఈ సందర్భంగా వార్డు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. .పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యకరమైన జీవితానికి ఆధారమన్నారు. చెత్తను రోడ్లపై వేయకుండా, తడి-పొడి చెత్తను వేరు చేసి చెత్త డబ్బా వేసి చెత్త బండిలో వేయాలని సూచించారు. పరిసరా ప్రాంతాల్లో నీరు నిల్వ ఉంటే దోమలు, ఈగలు చేరి డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు వస్తాయన్నారు. అనంతరం కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్ మాట్లాడుతూ... వార్డు ప్రజలు పరిసరాలతో పాటు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవా లని సూచించారు. ప్రజా పాలన ముఖ్య ఉద్దేశం రోడ్ల మరమ్మతులు, డ్రైనేజీ సమస్యల పరిష్కారమేనని, ప్రజలు నిర్భయంగా తమ సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. వార్డు ప్రజల సమస్యల పరిష్కరించడమే తమ లక్ష్యమన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్యగౌడ్, వైస్ చైర్మన్ బేగరి రాములు, కౌన్సిలర్ తాళ్లపల్లి నర్సింలు, మాజీ వార్డు సభ్యులు శ్రీనివాస్, అశోక్, నాయకులు మద్దెల జంగయ్య, గజ్జెల యాదయ్య, బాలక్రిష్ణ, అధికారులు రాఘవేందర్ తదితరులు ఉన్నారు.



# మున్సిపల్ కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలి

## కీసర డిప్యూటీ కమిషనర్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిరసన




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,(జనంసాక్షి):** కీసర సర్కిల్ పరిధిలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించి వినతిపత్రం సమర్పించినట్లు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు బంగారు నర్సింగరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ప్రతి నెల జీతాలు సమయానికి అందడం లేదని, గత నెలకు సంబంధించిన జీతాలు ఇప్పటివరకు జమ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కీసర సర్కిల్ పరిధిలో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులు, ఎంటమాలజీ, పారిశుధ్య, ఫాగింగ్, ఎలక్ట్రీషన్, వాటర్ వర్క్స్ సిబ్బంది అందరికీ ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.గతంలో అనేక ఆందోళనలు, పోరాటాల ఫలితంగా దమ్మాయిగూడ మున్సిపాలిటీలో పనిచేసే సుమారు 302 మంది అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు ఉండేవని, అయితే గత రెండు మూడు నెలలుగా ఆ డబ్బులు జమ కావడం లేదని తెలిపారు. ఈ విషయమై అధికారులను అడిగినా స్పష్టత రావడం లేదని ఆరోపించారు. అధికారుల నిర్లక్ష్యం, సమన్వయం లోపం కారణంగానే కార్మికులకు అందాల్సిన ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు నిలిచిపోయాయని పేర్కొన్నారు. జీహెచ్ఎంసీలో మున్సిపాలిటీ విలీనమైన తరువాత తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో అర్థంకాని పరిస్థితిలో కార్మికులు ఉన్నారని తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారంపై అధికారులు దృష్టి సారించి త్వరితగతిన ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా కార్మికులు పలు డిమాండ్లు చేశారు. కీసర సర్కిల్--01 పరిధిలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులందరికీ ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని, జీహెచ్ఎంసీ జీతాలు అమలు చేయాలని, వారాంతపు సెలవులు, జాతీయ పండుగల సెలవులు ఇవ్వాలని, కార్మికులందరికీ మున్సిపల్ కిట్లు అందజేయాలని డిమాండ్ చేశారు. అలాగే కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించి అమలు చేయాలని, అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులందరినీ శాశ్వత ఉద్యోగులుగా నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ మున్సిపల్ యూనియన్ నాయకులు రాములమ్మ, కందెపెల్లి అశ్విని, నేతరి రాజేశ్వరి, శారద, లింగం రాజశేఖర్, రేణుక, జ్యోతి, మాతమ్మ, ఎల్లమ్మ, పద్మ, నాగమ్మ, లక్ష్మమ్మ, సుగుణ, బాలమ్మ, పోచమ్మ, అనిత, నర్సమ్మ, భిక్షపతి పాల్గొన్నారు.

## ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'ఏఐ ఇన్ బిజినెస్' సర్టిఫికేట్ కోర్స్ ప్రారంభం



**ఉప్పల్, మార్చి 16 (జనంసాక్షి):** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించేందుకు "ఏఐ ఇన్ బిజినెస్" (వ్యాపారంలో కృత్రిమ మేధస్సు) అనే స్వల్పకాలిక సర్టిఫికేట్ కోర్సును ప్రారంభించారు. కళాశాలలోని వాణిజ్య శాస్త్రం (కామర్స్) మరియు కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కోర్సును కళాశాల ప్రిన్సిపల్ డా. కె. విజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం అన్ని రంగాల్లో కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) వినియోగం వేగంగా పెరుగుతోందని తెలిపారు. వ్యాపార రంగంలో ఏఐ వినియోగాన్ని తెలుసుకోవడం ద్వారా విద్యార్థులు భవిష్యత్తులో మెరుగైన ఉద్యోగ అవకాశాలను పొందగలరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి డా.సత్యనారాయణ, డా.యమునారాణి సమన్వయకర్తలుగా వ్యవహరిస్తున్నారు. విద్యార్థులకు ఏఐ ఆధారిత వ్యాపార విధానాలు, డేటా విశ్లేషణ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగంపై అవగాహన కల్పించడమే ఈ కోర్సు ప్రధాన లక్ష్యమని వారు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శేరిగూడ పాఠశాల విద్యార్థులకు వన భోజనాలు ఏర్పాటు చేసిన అలోహ ఫార్మ్స్ నిర్వాహకులు



**ఇబ్రహీంపట్నం, (జనంసాక్షి):** ఇబ్రహీంపట్నం మండలంలోని ఎంపీపీఎస్ శేరిగూడ పాఠశాల హెచ్ ఎం ప్రవీణ్ కుమార్ టీచర్ ల బృందం ఆధ్వర్యంలో విద్యార్థులను గ్రామ సమీపంలోని అలోహా ఫార్మ్స్ దగ్గర వన భోజనాలకు తీసుకొని వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా అలోహా ఫార్మ్స్ యజమాని మన్నెం హనుమంత్ రెడ్డి విద్యార్థులకు, టీచర్లకు భోజనాలు ఏర్పాటు చేయడంతో ఈ సమాజంలో అన్నింటి కంటే ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని, గురువులను పూజించే సమాజం ఎల్లప్పుడు సంతోషం గా ఉంటుందని అన్నారు. ఈ ఫార్మ్స్ లో ఉన్న పచ్చని ప్రకృతిలో చిన్నారి విద్యార్థులు ఆటలు ఆడుతూ... పాటలు పడుతూ సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో జెడ్ పి హెచ్ ఎస్ శేరిగూడ పాఠశాల జి హెచ్ ఎం శ్రీనివాసులు, తపస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి రమేశ, మండల అధ్యక్షులు వద్ల రాజేందర్, తపస్ బాధ్యులు ఆంజనేయులు, మహేష్ లతో పాటు ట్రైనీ టీచర్లు పాల్గొన్నారు.

## ఇరాన్‌పై యుద్ధం ఆపాలి

### సిపిఐ రాష్ట్ర నాయకులు పానుగంటి పర్వతాలు డిమాండ్



**రాజేంద్రనగర్, (జనంసాక్షి):** ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న యుద్ధాన్ని తక్షణమే నిలిపివేసి ప్రపంచ శాంతిని నెలకొల్పాలని సిపిఐ రాష్ట్ర నాయకులు పానుగంటి పర్వతాలు డిమాండ్ చేశారు. యుద్ధం కారణంగా దేశంలో గ్యాస్, పెట్రో ఇంధన కొరత ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. శంషాబాద్ మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సిపిఐ మండల కార్యదర్శి నర్ర గిరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్యకర్తలు వంట గ్యాస్ పొయ్యి పట్టుకుని ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికా ఆధిపత్య రాజకీయాల కోసం జరుగుతున్న యుద్ధాలు ప్రపంచ దేశాలకు నష్టం కలిగిస్తున్నాయని, భారత ప్రభుత్వం చొరవ తీసుకుని యుద్ధాన్ని ఆపేందుకు చర్యలు చేపట్టాలని పర్వతాలు కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్. యాదగిరి, గిలక రాజు, శ్రీను, ప్రవీణ్ కుమార్ గౌడ్, నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ

### షాబాద్ మండల వ్యవసాయ అధికారి దండెం విజయచంద్ర




**షాబాద్, (జనంసాక్షి) :** ఆధునిక వ్యవసాయ పద్ధతులు, మెరుగైన విత్తనాల వినియోగం ద్వారానే అధిక దిగుబడులు పొందవచ్చు అని షాబాద్ వ్యవసాయ అధికారి దండెం విజయచంద్ర అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... పంటల నిర్వహణ, నూనె గింజ పంటల సాగు విధానాలు, సమగ్ర కీటక నిర్వహణ, నానో యూరియా వినియోగం మరియు భూసార పరీక్షల ప్రాముఖ్యత గురించి రైతులకు వివరంగా అవగాహన కల్పించారు. అలాగే డాక్టర్ దిలీప్ శాస్త్రవేత్త కెవికె భారతీయ మెట్ట పంటల పరిశోధన సంస్థ, హైదరాబాద్ వారు మాట్లాడుతూ... నూనె గింజల సాగును ప్రోత్సహించడం, ముఖ్యంగా కుసుమ, పొద్దు తిరుగుడు, నువ్వుల పంటల సాగు పెంచాలని, పత్తి పంటలో ఎక్కువ మొక్కల సాంద్రత గల పత్తి సాగు ఉపయోగాలు, హెర్బిసైడ్స్ టోలరెన్స్ పత్తి సాగు యొక్క ప్రతికూల అంశాలు, వివిధ పంటలలో చేపట్టే సమగ్ర ఎరువుల యాజమాన్యం గురించి వివరించారు. అలాగే షాబాద్ రైతు ఫెడ్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ సీఈవో చంద్రశేఖర్ రెడ్డి రైతులకు భూసార పరీక్షల మట్టి నమూనా కోసం వారి కంపెనీ ద్వారా పాలిథిన్ కవర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ మేనేజర్ జయంత్ కుమార్, ఏఈఓ లు రాజేశ్వరి, శివతేజ, లిఖిత, మౌనిక, ఇఫ్కో కంపెనీ మార్కెట్ డెవలప్మెంట్ అధికారి సంజయ్ బార్దజ్ ,మండలంలోని రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై దాడి చేసి హత్య నిందితుడు అరెస్ట్

**రాజేంద్రనగర్, (జనంసాక్షి):** నార్సింగ్గి పోలీస్ స్టేషన్ పరిధిలో 4 సంవత్సరాల బాలికపై లైంగిక దాడి చేసి హత్య చేసిన కేసులో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. శేరిలింగంపల్లి జోన్ డిప్యూటీ కమిషనర్ సిహెచ్ శ్రీనివాస్ తెలిపిన ప్రకారం నార్సింగ్గి పీఎస్ పరిధిలో ఉన్న లేబర్ క్యాంపుల్లో వివిధ రాష్ట్రాలకు చెందిన కార్మికులు పనిచేస్తుండగా, వారు పనులకు వెళ్లే సమయంలో పిల్లలను క్యాంపుల్లోనే వదిలి వెళుతున్నారు.మార్చి 15న రాత్రి 12:30 గంటల సమయంలో ఒక కార్మికుడు తన 4 ఏళ్ల కుమార్తె కనిపించడం లేదని నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు సేకరించిన ఆధారాల ఆధారంగా బిస్వా ఒరా బిషు (25), మేస్త్రీ గా పనిచేస్తున్న వలస కార్మికుడిని అనుమానించి అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు బాలికను తీసుకెళ్లి లైంగిక దాడి చేసి, ఆమె మెడను బిగించి, తరువాత బండరాయితో కొట్టి చంపి, పొదల్లో మృతదేహాన్ని పడేశానని ఒప్పుకున్నాడు. పోలీ సులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచి నిందుతుడిని రిమాండ్ కు తరలించారు. ఈ కేసును త్వరగా ఛేదించిన పోలీ సులను శేరిలింగంపల్లి జోన్ డిప్యూటీ కమిషనర్ సి.ఎచ్ శ్రీనివాస్ అభినందించారు.

## మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

### బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మబ్బురాజు

**బంట్వారం మార్చి 16, (జనంసాక్షి):** బంట్వారం మండల పరిధిలోని తొర్మామిడి గ్రామంలో మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మబ్బురాజు ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఉన్న ముస్లిం సోదరులతో కలిసి తొర్మామిడి గ్రామ మసీదులో సామూహిక ప్రార్థనల అనంతరం ఒకరికి ఒకరు పండ్లు తినిపించుకుంటూ ఉపవాస దీక్షలను విరమించడం జరిగిందని, మత సమరస్యాన్ని, సోదర భావాన్ని పెంపొందించే ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందని, ఇట్టి అవకాశం కల్పించిన మైనార్టీ సోదరులకు ధన్యవాదాలు తెలిపారు, అల్లా దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించమని, పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేస్తూ రంజాన్ మాసాన్ని భక్తిశ్రద్ధలతో ఆనందంగా పండుగ జరుపుకోవాలని, ముస్లిం సోదర సోదరీమణులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు, అనంతరం మైనార్టీ నాయకులు అభినందిస్తూ శాలువాతో సత్కరించారు, ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ధారూర్ మండలానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేయాలి

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వార్డు మెంబర్ దావూద్**



**ధారూర్ (జనంసాక్షి):** మండలంలో ప్రస్తుతం ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పదవ తరగతి పూర్తి చేసిన తరువాత ఇంటర్మీడియట్ చదవడానికి విద్యార్థులు వికారాబాద్. తాండూర్ దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. ముఖ్యంగా పేద మరియు గ్రామీణ కుటుంబాల విద్యార్థులు రవాణా సమస్యలు.ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువు మధ్యలోనే మానివేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వార్డు మెంబర్ దావూద్.అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు. తెలంగాణ శాసనసభాపతి చర్యలు తీసుకొని విద్యార్థుల కష్టాలను పరిగణలోకి తీసుకొని జూనియర్ కళాశాల మంజూరు చేయాలని విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్నం దున ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయడం అత్యంత అవసరం ప్రభుత్వం వెంటనే స్పందించి మండల కేంద్రానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేస్తే గ్రామీణ విద్యార్థులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని ప్రజాప్రతినిధులు , ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని మండలానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేయాలని విద్యార్థులు.తల్లిదండ్రులు.ప్రజలు కోరుతున్నారని ఆయన అన్నారు.

## ఆలూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో

**ప్రత్యేక ఆరోగ్య వైద్య శిబిరం**




**చేవెళ్ల, (జనంసాక్షి):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా సోమవారం చేవెళ్ల మండలంలోని ఆలూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. జిల్లా వైద్యాధి కారి డా.కె.లలితా దేవి ఆదేశాల మేరకు జరిగిన ఈ శిబిరంలో వనస్థలిపురం ఏరియా కొండాపూర్ జిల్లా ఆసుపత్రి నుంచి వచ్చిన స్పెషాలిటీ వైద్యులు మహి ళలు, పిల్లలు, కంటి, దంత, ఎముకల సంబంధిత పరీక్షలు నిర్వహించి అవసర మైన వారికి ఉచిత మందులు పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని చేవెళ్ల మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి, కౌన్సిలర్ బండారి శైలజా ఆగిరెడ్డి, గ్రామ సర్పంచ్ భాగ్యమ్మ శేఖర్ గౌడ్ ప్రారంభించారు. డా.ఎస్. శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో వైద్యులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు, ఆరోగ్య శాఖ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

**శామీర్ పేట్, (జనంసాక్షి):** ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా నెల రోజుల పాటు నిర్వహించే రంజాన్ ఉపవాసాల అనంతరం జరిగే ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీక అని మేడ్చల్ డిసిసి అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ అన్నారు. మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కేశవరం గ్రామంలో సూపర్ సంగీత్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తోటకూర వజ్రెష్ యాదవ్ పాల్గొన్నారు. అనంతరం ముస్లిం సోదర , సోదరీమణులకు రంజాన్ తోఫాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హాజ్ కమిటీ సభ్యులు మహమ్మద్ ముజీబ్ ముదిన్, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు యాదవ్, మేడ్చల్ జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, మూడు చింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్, అలియాబాద్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి, అదిలాబాద్ మున్సిపల్ అధ్యక్షుడు తుంకి రమేష్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మహమ్మద్ షఫీ రుద్దిన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## జీవిత ఉద్యోగ నైపుణ్యాలను అందించడమే మా లక్ష్యం

**కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. సురేష్ బాబు**




**హయత్ నగర్, (జనంసాక్షి):** హయాత్‌నగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లోని ఆంగ్ల విభాగం మ్యాజిక్ బస్ ఫౌండేషన్ సహకారంతో "ఏఐ జీవితం, ఉద్యోగ నైపుణ్యాల మూలాలు" అనే సర్టిఫికేట్ కోర్సును విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.సురేష్ బాబు మాట్లాడుతూ ఈ కార్యక్రమం విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గురించిన అవగాహనతో, పోటీ ప్రపంచంలో అవసరమైన జీవిత నైపుణ్యాలు, ఉద్యోగ నైపుణ్యాలను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కోర్సులో విద్యార్థులు ఇంటరాక్టివ్ సెషన్లు, నైపుణ్యాల నిర్మాణ కార్యకలాపాలు, ఆచరణాత్మక అభ్యాస మాడ్యూళ్లలో చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థుల డిజిటల్ అవగాహన, కమ్యూనికేషన్, కెరీర్ సంసిద్ధతను పెంపొందించడంలో సహాయ పడింది. కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ చొరవ మెరుగైన కెరీర్ అవకాశాలు, భవిష్యత్తు వృద్ధి కోసం ఆధునిక నైపుణ్యాలతో విద్యార్థులను సిద్ధం చేయడానికి కళాశాల నిబద్ధతను ప్రతిబింబిస్తుందని అన్నారు. డిపార్ట్మెంట్ ఇంగ్లీష్ ఆధ్వర్యంలో పీజీ ఎంఏ ఇంగ్లీష్ కోచింగ్ తర గతులను కూడా ప్రారంభించడం జరిగిందని, విద్యార్థిని విద్యార్థుల అభీష్ట మేరకు ఈ కోర్సులు ఫైనల్ ఇయర్ విద్యార్థిని విద్యార్థులకు క్లాసులు అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంగ్లీష్ విభాగాధిపతి డాక్టర్ డి. మాక్లా, ఐక్యూఏసి కో-ఆర్డినేటర్ డాక్టర్ మధు ధర్మపురి, కెరీర్ గైడెన్స్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ ఎ. దుర్గ ప్రసాద్, అకడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ బి. నరసింహ, డాక్టర్ పి. విజయలక్ష్మి, డాక్టర్ జి. ప్రవీణ్ కుమార్, టిఎస్‌కెసి మెంటార్ వి. నాగరాజు, సర్టిఫికెట్ కోర్సు ఇన్‌ఛార్జ్ డాక్టర్ శారద, తదితరులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

**బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మబ్బురాజు**



**బంట్వారం మార్చి 16, (జనంసాక్షి):** బంట్వారం మండల పరిధిలోని తొర్మామిడి గ్రామంలో మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మబ్బురాజు ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఉన్న ముస్లిం సోదరులతో కలిసి తొర్మామిడి గ్రామ మసీదులో సామూహిక ప్రార్థనల అనంతరం ఒకరికి ఒకరు పండ్లు తినిపించుకుంటూ ఉపవాస దీక్షలను విరమించడం జరిగిందని, మత సమరస్యన్ని, సోదర భావాన్ని పెంపొందించే ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందని, ఇట్టి అవకాశం కల్పించిన మైనార్టీ సోదరులకు ధన్యవాదాలు తెలిపారు, అల్లా దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించమని, పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేస్తూ రంజాన్ మాసాన్ని భక్తిశ్రద్ధలతో ఆనందంగా పండుగ జరుపుకోవాలని, ముస్లిం సోదర సోదరీమణులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు, అనంతరం మైనార్టీ నాయకులు అభినందిస్తూ శాలువాతో సత్కరించారు, ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్య పరిష్కరించాలి

**జలమండలి అధికారులకు కాంగ్రెస్ నేత కట్టే శ్రీకాంత్ యాదవ్ వినతి.**



**కుత్బుల్లాపూర్ (జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గిరినగర్ డివి జన్ పరిధి గిరి నగర్ ప్రాంతంలో గత కొంతకాలంగా మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని స్థానిక కాంగ్రెస్ నాయకులు కట్టే శ్రీకాంత్ యాదవ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఏ పి హెచ్ బి కాలనీలోని జలమండలి ప్రధాన కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానికుల తో కలిసి ఆయన వినతిపత్రం అందజేశారు.ఉదయం నాలుగు గంటల ప్రాంతంలో కేవలం 45 నిముషాలు వదలడం వల్ల ఇబ్బందులు పడుతున్నామని ఐదు గంటల ప్రాంతంలో దాదాపు రెండు గంటల పాటు నీటి సరఫర జరిగే విధంగా చూడాలని వినతి పత్రంలో కోరినట్లు తెలిపారు. బస్తిలోని పలు వీధులలో వాటర్ పైప్ లైన్ పూర్తిగా దెబ్బతిన్నదని వెంటనే పైప్లైన్ లు మార్చే విధంగా చర్యలు తీసుకోని సమస్య పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా జలమండలి అధికారులు మాట్లాడుతూ ఆ ప్రాంతాన్ని సందర్శించి సమస్య ను గుర్తించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానికులు శ్రీనివాస్ ముదిరాజ్,అనిత, దీప కలిసిన వారిలో ఉన్నారు.

## మేడిపల్లి పోలీస్ స్టేషన్ సీఐగా బాధ్యతలు తీసుకున్న చింత శంకరయ్య




**బోడుప్పల్ (జనంసాక్షి):** మల్కాజిరి కమిషనరేట్ పరిధి మేడిపల్లి పోలీస్ స్టేషన్ సీఐ గా చింత శంకరయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు.. ఈ సందర్భంగా గత సీఐ గోవింద్ రెడ్డి నుంచి చార్జ్ తీసుకున్నారు. శంకరయ్యకు గోవింద్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. మేడిపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ ఐ లు, సిబ్బంది నూతన సీఐ కి శుభాకాంక్షలు, గోవింద రెడ్డి కి వీడుకోలు తెలిపారు.

## ప్రమాదవశాత్తు కిరాణా షాపు, ఫోటో స్టూడియో దగ్ధం



**బొంరాస్ పేట,మార్చి 16 (జనంసాక్షి):** మండల పరిధిలోని తుంకిమెట్ల గ్రామానికి చెందిన జోగు అంజిలయ్య కిరాణా షాపు,ఫోటో స్టూడియో సోమవారం తెల్లవారుజామున ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతి అయ్యాయి. సుమారు రూ.4 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని బాధితుడు కోరారు.

## లారీ, కారుని ఢీకొన్న ప్రమాదంలో : ఇద్దరు మృతి



**శామీర్ పేట, (జనంసాక్షి) :** రోడ్డు పక్కన ఆగి భోజనం చేస్తుండగా లారీ ఢీకొని ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన సంఘటన శామీర్ పేట పోలీస్ స్టేషన్ పార్దిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మౌలాలిలోని ఆర్టీసీ కాలనిలో నివాసం ఉంటున్న మొహమ్మద్ యూసుఫ్ ఖాన్(51),షేక్‌పేట్‌కు చెందిన మొహమ్మద్ హుస్సే న్(48)లు టీఎస్ 09 ఈ డి 3303 కారులో ఈసీఐల్ నుంచి తూప్రాన్ వైపు ఓ అర్అర్ వెళ్తున్నారు. మార్గమధ్యంలోని శామీర్ పేట పోలీస్ స్టేషన్ పర్దిలో రోడ్డు పక్కన ఆగి భోజనం చేస్తున్నారు. ఎం హెచ్12 పీ క్యు 2337 నంబర్ గల అశోక్ లేలాండ్ లారీ వేగంగా వచ్చి వారిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సంఘటన స్థలంలోనే ఇద్దరు మృతి చెందారు. సమాచారం అందుకున్న శామీర్ పేట పోలీసులు పంచనామా నిర్వహించి మృతదేహాలను గాంధీ ఆసుపత్రికి పోస్ట్‌మార్టం నిమిత్తం తరలించారు. లారీ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్ష నిర్వహించగా, అతను మద్యం సేవించిన వాహనం నడిపినట్లు గుర్తించారు.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# జావాణి వినతులపై ప్రత్యేక దృష్టిని సారించండి... సిఎంసి కమిషనర్ సృజన

**శేరిలింగంపల్లి, మార్చి 16 (జనంసాక్షి) :** ప్రజలు ఎంతో నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి హాజరవుతూ ఆయా సమస్యలపై వినతులను సమర్పిస్తుంటారని, అంతే బాధ్యతతో సంబంధిత అధికారులు అంతా వాటి పరిష్కారానికి కృషి చేయాలని సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన పేర్కొన్నారు. ఈ మేరకు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఆవరణలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఎంసి కమిషనర్ స్వయంగా కార్యక్రమంలో పాల్గొని ప్రజావాణి వినతలపై ప్రత్యేక దృష్టిని సారించారు. ఇందులో భాగంగా ఫిర్యాదు చేయడానికి వచ్చిన అర్జీదారులతో ఆమె మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ సిఎంసి కార్యాలయానికి సోమవారం 31 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల తక్షణ పరిష్కారం లభించేలా, పరిష్కరించదగిన కొన్ని సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమానికి ప్రాముఖ్యతను ఇస్తున్నామని, బాధితుల విన్నపాలపై ప్రత్యేక దృష్టిని సారించి వీలైనంత త్వరగా వాటి పరిష్కారానికి కృషి చేయడమే సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ లక్ష్యమని కమిషనర్ సృజన తెలియజేశారు.

**మియాపూర్ సర్కిల్ పరిధిలో...**

శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ సర్కిల్ పరిధిలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి సర్కిల్ ఉప కమిషనర్ శశిరేఖ హాజరయ్యారు. ఈ సందర్భంగా అర్జీదారుల నుండి పలు వినతులను స్వీకరించగా పట్టణ ప్రణాళిక విభాగం నుండి 08, రెవెన్యూ విభాగం నుండి 01, హెల్త్ అండ్ శానిటేషన్ విభాగం నుండి 01, యుసిడి విభాగం నుండి 01, ఇంజనీరింగ్ విభాగం నుండి 02 కలిపి మొత్తం 13 ఉన్నాయని డిసి వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను అధికారులకు విన్నవించుకునేందుకు ప్రజావాణి అత్యంత కీలకమైన వేదికన్నారు. ప్రజావాణి



సందర్భంగా అర్జీదారులనుండి వచ్చే వినతులు, ఫిర్యాదులపై అధికారులు క్షేత్రస్థాయిలో విచారణను నిర్వహించి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అర్జీల విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించవద్దని, ప్రతి వినతిని విధిగా ఆయా సర్కిళ్లలోని రికార్డులలో నమోదు చేయాలని, నిర్దిష్ట సమయంలో పరిష్కరించి ప్రజలకు సమాచారం అందించాలని మియాపూర్ సర్కిల్ ఉప కమీషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జాతర ఉత్సవాలు

# మునుపెన్నడూ లేనివిదంగా జరుపుకుందాం

### జాతర ఉత్సవ కమిటీ అద్యక్షులు మేడి మహేష్ కుమార్



**తాండూరు (జనంసాక్షి):** రాబోయే శ్రీ భావిగి బద్రేశ్వర జాతర ఉత్సవాలు మునుపెన్నడూ లేనివిదంగా కనివిని ఎరుగని రీతిలో ఉత్సవాలు జరుపుకుందామని అద్యక్షులు మేడి మహేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం తాండూరు పట్టణం శ్రీభావిగి బద్రేశ్వర దేవాలయం లో జాతర ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఆలయ ప్రాంగణంలో కోలుదీరిన పరమేశ్వరుని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో వీరశైవ సమాజం అద్యక్ష కార్యదర్శులు సమాజం పెద్దల సమక్షంలో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం ఆలయ ఈఓ శేఖర్ గౌడ్ ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జాతర ఉత్సవ కమిటీ డైరెక్టర్లు దేవనూరు శంకర్, అగ్గనూరు సాకేత్, గాజుల విజయ్ కుమార్, గంగా శ్రావణ్ కుమార్, శెట్టి చంద్రకాంత్, కోర్వార్ అంజలిలను ఘనంగా సన్మానించారు. అనంతరం సమాజం పెద్దలు జాతర ఉత్సవాలను జరుపుకునే పద్దతిని వివరించారు.ఈ సందర్భంగా జాతర ఉత్సవ కమిటీ అద్యక్షులు మేడి మహేష్ మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు అన్ని విధాల ఏర్పాట్లు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు. ప్రతి యేడాది మాదిరిగానే దేవాలయ జాతర ఉత్సవాలను సంప్రదాయ బద్దంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, ఆర్బీఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డిలతో పాటు తాండూరు ప్రముఖులు, సంఘం సభ్యుల సహాకారంతో ముందుకు సాగుతామని అన్నారు. ఈ సమావేశంలో వీరశైవ సమాజం అద్యక్ష కార్యదర్శులు ,సమాజం పెద్దలు తదితరులు ఉన్నారు.

# రైతుబంధు కోసం రైతన్నల ఎదురు చూపులు

### రైతుబంధు నిధులు వెంటనే విడుదల చేయాలి

### బంట్వారం మండల రైతుబంధు మాజీ అధ్యక్షులు ఖాజపాషా



**బంట్వారం (జనంసాక్షి):** వ్యవసాయ సాగుకు పెట్టుబడి సహాయంగా గులాబీ సర్కార్ నూతన తెలంగాణ రాష్ట్రములో వ్యవసాయం అంటే దండగ కాదు వ్యవసాయం అంటే పండుగలా ఉండాలని తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలోనే ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి రైతుకు రెండు దఫాలుగా రైతుబంధు పథకం ప్రారంభించి పంట సహాయం కింద 5 వేల రూపాయలు చొప్పున అందిస్తూ రైతన్న చేతిలో నాగలికి కూలన్న చేతిలోని కొడవలికి ఊపిరి అందించి వలసలను ఆపి వ్యవసాయం అంటే పండుగ అని నిరూపించిన రైతుబంధు పథకాన్ని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నీరుగారుస్తూ రైతన్నలకు కన్నీళ్లు మిగిలిస్తున్నారని, బంట్వారం మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, మండల మాజీ రైతు బంధు అధ్యక్షులు పాలేపల్లి ఖాజా పాషా అన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతన్నలకు వెంటనే రైతుబంధు డబ్బులను రైతుల అకౌంట్లో జమ చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాల లో ఇప్పటికే రైతుబంధును రెండుసార్లు ఎగ్గొట్టిందని, హ్యాట్రిగా మూడోసారి ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తుందన్నారు, సర్పంచ్ ఎన్నికలు తర్వాత మున్సిపల్ ఎన్నికల సమయంలో ఇదిగో రైతుబంధు అదిగో రైతుబంధు అంటూ మాయమాటలు చెబుతూ కాలం గడుపుతు రైతులను మోసం చేయడం సరికదాని మండిపడ్డారు, వెంటనే రైతులకు రైతుబంధు నిధులు జమ చేయని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టవలసి వస్తుందని, ఇప్పటినుండి అయినా మాటలు మాని సమయానికి రైతులకు రైతుబంధు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# విద్యారంగానికి 15 శాతం బడ్జెట్ ను కేటాయించాలి

### విద్యారంగ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలి

### ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డిల్లీ భాను ప్రసాద్

**మహేశ్వరం ,మార్చి 16 (జనంసాక్షి):** రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి 15 శాతం కేటాయించాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు భాను ప్రసాద్ సోమవారం కందుకూరు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో విద్యార్థులు ఎదు ర్కొంటున్న అనేక సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందన్నారు.




విద్యాశాఖకు ఇప్పటి వరకు పూర్తి స్థాయి మంత్రి నియామకం జరగకపోవడం వల్ల విద్యారంగానికి సంబం ధించిన అనేక కీలక నిర్ణయాలు ఆలస్యమవుతున్నాయన్నారు.విద్యాశాఖ మంత్రిని నియ మించి విద్యారంగ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఫీజు రీయింబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలన్నారు. పేద,మధ్యత రగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువు కొనసాగించడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొన్ని సందర్భాలల్లో ఫీజులు చెల్లించలేక విద్యార్థులు కళాశాలలకు హాజరు కాలేకపోతున్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు నగర కార్యదర్శి గంగవరం వినయ్, స్పోర్ట్స్ కన్వీనర్ మణి,డిల్లీ జశ్వంత్, పాల్గొన్నారు.

# మారిన లైఫ్ స్టైల్‌తో పెరుగుతున్న ఊబకాయ సమస్యలు

### జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

### సికింద్రాబాద్ మెడికవర్ హాస్పిటల్‌లో ఓబిసిటీ క్లినిక్ ప్రారంభం

**సికింద్రాబాద్ (జనంసాక్షి):** ప్రస్తుత జీవన శైలిలోఆహారపు అలవాట్లు మారాయని, దానితో పాటుశారీరక శ్రమ తగ్గిపోవడం వల్ల ఊబకాయం వేగంగా పెరుగుతోందని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి తెలిపారు. దీని వల్ల మధుమేహం, రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులు వంటి అనేక సమస్యలు తలెత్తుతున్నాయని ఆమె చెప్పారు. ఊబకాయం కారణంగా పెరుగుతున్న ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకుని సికింద్రాబాద్ సంగీత్ చౌరస్తా లోని మెడికవర్ ఆసుపత్రిలో ప్రత్యేక ఓబిసిటీ క్లినిక్ ను ప్రారంభించింది. ఈ క్లినిక్‌ను హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ... ప్రజలు ప్రారంభ దశలోనే వైద్యుల సలహా తీసుకుని జీవనశైలిలో మార్పులు చేసుకుంటే ఊబకాయాన్ని నియం త్రించవచ్చని సూచించారు. కొత్తగాప్రారంభించిన ఈ క్లినిక్‌లో బీఎంఐ అంచనా, పోషకాహార సలహాలు, హార్మోన్ పరీక్షలు, వ్యాయామ మార్గ దర్శకాలుతో పాటు అవసరమైతే బారియాట్రిక్ సర్జరీ వంటి సమగ్ర సేవలు అందుబాటులో ఉంటాయని వైద్యులు తెలిపారు.ఈ సందర్భంగా చీఫ్ కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డా. పవన్ అడ్డాల మాట్లాడుతూ.. ఊబకాయం కేవలం శరీర బరువు పెరగడం మాత్రమే కాదని, ఇది ఫ్యాటీ లివర్, గుండె సంబంధిత వ్యాధులు, జీర్ణకోశ సమస్యలకు కూడా కారణమవుతుందని చెప్పారు. సరైన వైద్య పర్యవేక్షణతో పాటు అవసరమైనప్పుడు బారియాట్రిక్ సర్జరీ ద్వారా దీర్ఘకాలిక పరిష్కారం సాధ్యమని తెలిపారు. సీనియర్ కన్సల్టెంట్ ఎండోక్రినాలజిస్ట్ డాక్టర్ మాధవి వెర్పుల మాట్లాడుతూ ఊబకాయం శరీరంలోని హార్మోన్ల సమతుల్యతను ప్రభావితం చేసి టైప్-2 డయాబెటిస్, థైరాయిడ్ సమస్యలు, స్లీప్ అప్నియా వంటి అనేక సమస్యలకు దారితీస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మెడికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్టులు డాక్టర్ కృష్ణ గోపాల్ భండారి,డాక్టర్ సంతోష్, ఎం. నారాయణకర్, డాక్టర్ అజయ్ శేషేరావ్ షిండే, డీఎంహెచ్ఓ డాక్టర్. వెంకటి, రీజనల్ డైరెక్టర్ డా. జానకి రామ్, సెంటర్ హెడ్ కృష్ణవేణి, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రశాంత్ పాల్గొన్నారు.



# దేవస్థానం భూముల్లో జోక్యం చేస్తే క్రిమినల్ కేసులు

### ప్రభుత్వ అధికారులు హెచ్చరిక



**చేవెళ్ల, (జనంసాక్షి):** శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చేవెళ్ల యొక్క భూమి మల్కాపూర్ గ్రామం నందు గల భూమి సర్వే నెం 10, 29, 31, 33, 127, 140, 141, 230, 238, 273, 275, 366 మొత్తం 77-30 గుంటలు హై కోర్టు తీర్పు (బ్రొచీూ) డబ్ల్యూ పినం 9786/2007 తేదీ 23-12-2025 ప్రకారం, ఉప కమిషనర్ దేవాదాయ శాఖ హైదరాబాద్ ఉత్తర్వు ప్రకారం 16-03-2026 సోమవారం నాడు సహాయ కమిషనర్ దేవాదాయ శాఖ రంగారెడ్డి జిల్లా ఏ.చంద్రశేఖర్ పర్యవేక్షణలో దేవాలయం ఈఓ టి.నరేందర్ ఆధ్వర్యంలో పరిశీలకులు మోహన్ రెడ్డి వివిధ దేవాలయాల కార్యనిర్వహణ అధికారులు దేవాలయం ధర్మకర్తలు, దేవుని వామన చార్యులు, పూజారి అనంత చార్యులు పూజారి శ్రీపాదు, చేవెళ్ల సిఐ శ్రీధర్ భూపాల్, ఎస్ఐ తేజస్విని పోలీస్ సిబ్బంది, చేవెళ్ళ రెవెన్యూ ఇన్స్పెక్టర్ డిఐ సిబ్బంది పాల్గొన్నారు. ఇట్టి బోర్డులను ఎవరైనా తొలగించిన తొలగించే ప్రయత్నం చేసినా చట్ట ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకొనబడును అధికారులు తెలిపారు.

# గ్రామీణాభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకం

### మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకన్ గౌడ్

**బొంరాస్ పేట, (జనంసాక్షి) :** గ్రామాభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలక మని మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకన్ గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభిం చారు.రెండు విడతలు ఐదు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం కొనసాగుతుం దన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాల కు ప్రజలకు చేరేలా కృషి చేయాలన్నారు.పంచాయతీ రాజ్ చట్టం, గ్రామసభల నిర్వహణ,ఆర్థిక వ్యవహారాలు, అభివృద్ధి పథకాల అమలు,రికార్డుల నిర్వహణ, తదితర అంశాలపై వార్డు సభ్యులకు మాస్టర్ ట్రైనర్ల ద్వారా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి రవి నాయక్ పాల్గొన్నారు.



# 6 గ్యారంటీల అమలులో కాంగ్రెస్ విఫలం

- బీజేపీ నిరసన.. కాప్రా ఎమ్మార్వోకు వినతి పత్రం
- మహాలక్ష్మి, రైతు సాయం పథకాలు కాగితాలకే పరిమితం
- యువత నిరుద్యోగ భృతి, విద్యార్థి భరోసా కార్డులు అమలు లేదు
- గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్ పథకాలు అరకొరగా



**జవహర్‌నగర్, మార్చి 16 (జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచంద్ర రావు పిలుపు మేరకు, మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్ సూచనలతో జవహర్‌నగర్‌లో బీజేపీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ స్థానిక కాప్రా ఎమ్మార్వోకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమం జవహర్‌నగర్ బీజేపీ అధ్యక్షుడు కళికోట కమలాకర్ ఆధ్వర్యంలో జరిగింది.

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బీజేపీ నాయకులు విమర్శించారు. "100 రోజుల్లో అమలు చేస్తాం" అంటూ ప్రకటించిన 6 గ్యారంటీలు రెండు సంవత్సరాలు గడిచినా పూర్తిస్థాయిలో అమలు కాకపోవడం ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. 'మహాలక్ష్మి' పథకం కింద ప్రతి మహిళకు నెలకు రూ.2,500 అందిస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు అమలు చేయకపోవడం మహిళలను మోసం చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.

అలాగే రైతులకు ఎకరాకు రూ.15,000 పెట్టుబడి సాయం అందిస్తామని చెప్పి పాత పథకాలను కూడా సక్రమంగా అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. యువతకు నిరుద్యోగ భృతి, విద్యార్థులకు భరోసా కార్డులు వంటి హామీలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని అన్నారు. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలను కూడా ప్రభుత్వం అరకొరగా అమలు చేస్తూ నిబంధనల పేరుతో లక్షలాది మంది అర్హులను జాబితా నుంచి తొలగించడం దారుణమని విమర్శించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ఆర్థిక ఇబ్బందుల నెపాన్ని గత ప్రభుత్వంపై మోపడం హాస్యాస్పదమని పేర్కొన్నారు. తక్షణమే పెండింగ్‌లో ఉన్న అన్ని గ్యారంటీలను బేషరతుగా అమలు చేయాలని, లేనిపక్షంలో ప్రజల తరఫున బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేవైఎం నాయకులు సంతోష్ గుప్తా, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు మహేందర్ యాదవ్, జిల్లా దళిత మోర్చా ఉపాధ్యక్షుడు మరాఠి బాబు, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు లిఖిత యాదవ్, మాజీ కార్పొరేటర్ పానుగంటి బాబు, జవహర్‌నగర్ మాజీ బీజేవైఎం అధ్యక్షుడు రామ్ నాయక్, బీజేపీ ఉపాధ్యక్షురాలు వనభోజు రాజేశ్వరి, ప్రధాన కార్యదర్శులు వేపుల సన్నీ, ముచ్చర్ల యాదగిరి, బీజేవైఎం అధ్యక్షుడు సందీప్ ముదిరాజ్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు కొంపెల్ల చంద్రశేఖర్, మహిళా మోర్చా అధ్యక్షురాలు చింతంరెడ్డి లక్ష్మీదేవి, పానుగంటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## చిట్టి గిద్ద గ్రామాన్ని ఆదర్శంగా చేయడమే నా లక్ష్యం

- గ్రామ పెద్దలు సహకరిస్తే గ్రామంలోని ఉన్న సమస్యలన్నీ తీర్చే దిద్దుతా
- గ్రామ సర్పంచ్ పోతురాజు శ్రీధర్



**నవాబుపేట్ మార్చి 16 (జనంసాక్షి) :** నవాబుపేట మండలం పరిధిలోని చిట్టిగిద్ద ఉన్నటువంటి సమస్యలను తీర్చి దిద్దడానికి సర్పంచ్ గా బాధ్యతలు తీసుకున్న పోతురాజు శ్రీధర్ రావు సోమవారం ఆయన మాట్లాడుతూ గ్రామంలో మన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలనీ ఉంది కానీ గ్రామ పెద్దల సహకారం అందడం లేదు.అందరు ఆదరిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని చిట్టిగిద్ద గ్రామ సర్పంచ్ పోతురాజు శ్రీధర్ అన్నారు. నవాబుపేట్ మండల పరిధిలోని చిట్టిగిద్ద గ్రామ సర్పంచ్ ప్రజాపక్షం విలేకరితో మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ఇచ్చిన మాటకు కట్టుబడి వున్నాను.గ్రామ ప్రజలు పెద్దలు,యువకులు అందరు పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరినారు. గత పాలకుల నిర్లక్ష్యం వలన గ్రామంలో అభివృద్ధి కుంటూ పడింది.అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టడం వలన ఇప్పుడు పారిశుద్ధ పనులు ఎక్కడికక్కడే జామై మోరిలలో దుర్వాస నిండి ప్రజలకు ఇబ్బంది కలుగుతుంది.అక్రమ కట్టడాలవలన గ్రామాభివృద్ధి కుంటూ పడుతుంది. రోడ్డు స్థలాలను కబ్జా చేసి గ్రామంలో విశాలంగా వున్నా రోడ్లను ఇరుకుగా చేసి మోరీలు శుభ్రం చేయలేని స్థితిలో ఉందని అలాంటి వారు స్వచ్ఛందంగా అక్రమ నిర్మాణాలను తొలగించి గ్రామాభివృద్ధికి సహకరించాలని గ్రామ ప్రజలను కోరినారు. లేదంటే గ్రామ పంచాయతీ నుండి నోటీస్ ఇప్పించి జేసిబి పెట్టి అక్రమ కట్టడాలను కూల్చేస్తానని అందుకు గ్రామ ప్రజలు, పెద్దలు సహకరించాలని కోరినారు.ఇచ్చిన మాట ప్రకారం గ్రామంలో సీసీటీవిలు,రోడ్లు,మహిళా ద్వాక్రా భవనాలు వంటి కార్యక్రమాలు మా నూతన పాలకవర్గం ప్రోత్సాహంతో గ్రామ అభివృద్ధి త్వరలో పూర్తి చేస్తానని అన్నారు.

## అన్ని మతాల ప్రజలు రాజకీయాలకతీతంగా గ్రామ అభివృద్ధికి సహకరించండి

- తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి, కొత్త కోల్కొంద గ్రామ సర్పంచ్ కరణం కీర్తి రామకృష్ణ యాదవ్




**మోమిన్ పేట మార్చ్ 16(జనం సాక్షి) :** ప్రతి ఏడాది వచ్చే రంజాన్ మాసంను మైనార్టీ సోదరులు ఎంతో కఠోర నియమ నిష్టలతోఉపవాస దీక్షలు పాటిస్తూ ఉంటారని,వారికి ప్రోత్సహించేందుకు తన వంతు ఉడతభక్తిగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగిందని, తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి, కొత్త కోల్కుంద గ్రామ సర్పంచ్ కరణం కీర్తి రామకృష్ణ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం గ్రామంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమం సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామంలో రాజకీయాలకు, కుల మతాలకు అతీతంగా, సోదర భావంతో అన్ని మతాలవారు అన్ని పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఆమె సూచించారు. అలాగే గ్రామ అభివృద్ధి కోసం అన్ని మతాల పెద్దలు వివిధ పార్టీల నాయకులు సలహాలు సూచనలు ఇచ్చి గ్రామ అభివృద్ధికి సహకారం అందించి గ్రామాన్ని మరింత అభివృద్ధి పరచుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కరణం భుజంగం, ఉప సర్పంచ్ మహేందర్ రెడ్డి, మజీద్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ కుతుబుద్దీన్, ఉపాధ్యక్షులు అబ్దుల్ ఖాదర్, కమిటీ సభ్యులు, ఎలియాస్, కాసిం, రషీద్, మైబు,వార్డు సభ్యులఅన్ని మతాల ప్రజలు రాజకీయాలకతీతంగా గ్రామ అభివృద్ధికి సహకరించండి. అలాగే గ్రామ అభివృద్ధి కోసం అన్ని మతాల పెద్దలు వివిధ పార్టీల నాయకులు సలహాలు సూచనలు ఇచ్చి గ్రామ అభివృద్ధికి సహకారం అందించి గ్రామాన్ని మరింత అభివృద్ధి పరచుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కరణం భుజంగం, ఉప సర్పంచ్ మహేందర్ రెడ్డి, మోమిన్ పేట ఎస్ఐ భరత్ భూషణ్ మజీద్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ కుతుబుద్దీన్, ఉపాధ్యక్షులు అబ్దుల్ ఖాదర్, కమిటీ సభ్యులు, ఎలియాస్, కాసిం, రషీద్, మైబు,వార్డు సభ్యులు, మైనార్టీ సోదరులు, నాయకులు పాల్గొన్నారు.

## రైతుబంధు కోసం రైతన్నల ఎదురు చూపులు

- రైతుబంధు నిధులు వెంటనే విడుదల చేయాలి
- బంట్వారం మండల రైతుబంధు మాజీ అధ్యక్షులు ఖాజపాషా



**బంట్వారం మార్చి 16, (జనంసాక్షి):** వ్యవసాయ సాగుకు పెట్టుబడి సహాయంగా గులాబీ సర్కార్ నూతన తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయం అంటే దండగ కాదు వ్యవసాయం అంటే పండుగలా ఉండాలని తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలోనే ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి రైతుకు రెండు దఫాలుగా రైతుబంధు పథకం ప్రారంభించి పంట సహాయం కింద 5 వేల రూపాయలు చొప్పున అందిస్తూ రైతన్న చేతిలో నాగలికి కూలన్న చేతిలోని కొడవలికి ఊపిరి అందించి వలసలను ఆపి వ్యవసాయం అంటే పండుగ అని నిరూపించిన రైతుబంధు పథకాన్ని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నీరుగారుస్తూ రైతన్నలకు కన్నీళ్లు మిగిలిస్తున్నారని, బంట్వారం మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, మండల మాజీ రైతు బంధు అధ్యక్షులు పాలేపల్లి ఖాజా పాషా అన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతన్నలకు వెంటనే రైతుబంధు డబ్బులను రైతుల అకౌంట్లో జమ చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాల లో ఇప్పటికే రైతుబంధును రెండుసార్లు ఎగ్గొట్టిందని, హ్యాట్రిగా మూడోసారి ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తుందన్నారు, సర్పంచ్ ఎన్నికలు తర్వాత మున్సిపల్ ఎన్నికల సమయంలో ఇదిగో రైతుబంధు అదిగో రైతుబంధు అంటూ మాయమా టలు చెబుతూ కాలం గడుపుతు రైతులను మోసం చేయడం సరికాదని మండిపడ్డారు, వెంటనే రైతులకు రైతుబంధు నిధులు జమ చేయని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టవలసి వస్తుందని, ఇప్పటినుండి అయినా మాటలు మాని సమయానికి రైతులకు రైతుబంధు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### మందుల సామెల్ ఇంటిపై దాడిని తీవ్రంగా ఖండించిన నత్తి మైసయ్య

**అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య**

బోడుప్పల్-జనంసాక్షి : హిందువులను కించపరిచే విధంగా మాట్లాడదని తుంగ తుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మందుల సామెల్ ఇంటి పైన బిజెపి నాయకులు కోడిగుడ్లు, టమోటాలతో దాడి చేశారు. ఈ సంఘటనను అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య తీవ్రంగా ఖండించారు. దళిత ఎమ్మెల్యే మందుల సామేలు ఇంటి పైన, ఆదవారి పైన దాడి చేయడం హేయమైన చర్య పని, నిజంగా మందుల సామెల్ అభ్యంతరకరం వ్యాఖ్యలు చేసి ఉంటే ప్రెస్ మీట్‌లో ఖండించాలి, శాంతి యుతంగా నిరసన తెలుపాలి అంతేకానీ ఇంటిని ముట్టడించడం, ఆడవాళ్లను భయ భ్రాంతులకు గురి చేయడం సరికాదని, మందుల సామెల్ ఇంటిపై దాడి చేసిన బిజెపి నేతలపై కఠిన చర్యలు తీసుకోవాలని నత్తి మైసయ్య డిమాండ్ చేశారు.

# ఆశ వర్కర్ల సమస్యను వెంటనే పరిష్కరించాలి

- ప్రభుత్వం వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలి
- బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు కృష్ణయ్య



**వికారాబాద్ జిల్లా బ్యూరో మార్చి 13 (జనం సాక్షి):** వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఆశా కార్యకర్తలకు కనీస వేతనం. 18 వేల రూపాయలు ఇస్తామన్న మాట నిలబెట్టుకోవాలని బిఆర్‌టియు, తెలంగాణ గ్రామీణ ఆరోగ్యశాఖ ఆశ వర్కర్ల సంఘం ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ టి యు అధ్యక్షుడు కృష్ణయ్య మాట్లాడుతూ ఆశ కార్యకర్తలకు ప్రమాద బీమా 50 లక్షలు ఇవ్వాలని, కార్మిక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, అర్హులైన ఆశాలకు ఏఎన్ఎం పోస్టులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తలపై రాజకీయ వేధింపులు ఆపాలని, ఇండ్లు లేని నిరుపేద ఆశలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని కోరారు, ఆశా కార్యకర్తలకు రిటైర్మెంట్ బెనిఫిట్ కనీసం ఐదు లక్షలు రూపాయలు ఇవ్వాలని, రిటైర్డ్ ఆషా లకు నెలకు 10 వేల పెన్షన్ ఇవ్వాలని, డిమాండ్ చేస్తూ నేడు దీ-శా జిల్లా అధ్యక్షులు టైగర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో తెలంగాణ గ్రామీణ ఆరోగ్య ఆశా కార్యకర్తల సంఘం (బిఆర్టియు అనుబంధం)ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు, నల్లబ్యాడ్జీలు ధరించి జిల్లా కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులను కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని కోరడం జరిగింది. జిల్లా కలెక్టర్ తివారి, మాట్లాడుతూ.. తప్పకుండా నా పరిధిలో ఉన్న సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తానని చెప్పడం జరిగింది . అలాగే రాష్ట్ర పరిధిలో ఉన్న సమస్యలను కమీషనర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేటట్టుగా చూస్తామని హామీ ఇచ్చారు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ స్వర్ణ కుమారి మాట్లాడుతూ... తప్పకుండా జిల్లా పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని , పెండింగ్ జీతాలు వచ్చిన వెంటనే తప్పకుండా చెల్లిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం డిఆర్టియు జిల్లా అధ్యక్షులు టైగర్ కృష్ణయ్య మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉన్న రోజుల్లో ఆశా కార్యకర్తలను గుర్తించి వారి శ్రమని గౌరవించి దాదాపుగా 10 వేల జీతం వరకు పెంచి ప్రతినెల 1వ తేదీ నాడే జీతాలు వచ్చేవని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మూడు మూడు నెలల వరకు పాత జీతాలు కూడా ఇవ్వడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో పెట్టిన విధంగా నెలకు 18 వేల రూపాయల జీతం ఇవ్వాలని, ఆశా కార్యకర్తలకు అర్హులైన వారికి ఏఎన్ఎం, జిఎన్ఎమ్, పోస్టులు ఇవ్వాలని, ఆరోగ్య భీమా 50 లక్షల వరకు ఇవ్వాలని, ఇల్లు లేని పేద ఆశలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని కోరారు, ఆశలకు పెన్షన్ నెలకు పదివేల ఇవ్వాలని, డిమాండ్ చేశారు. ఐదు రోజుల నుండి రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలో సంపూర్ణంగా ఆశాలు సమ్మె చేస్తున్నారని, ప్రభుత్వం వైఖరి ఎలాగా కొనసాగితే సమ్మె మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రతి ఒకటి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రభుత్వానికి కార్మిక వర్గం రాబోవు కాలంలో తగిన బుద్ధి చెబుతుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అనిత. జ్యోతి. చంద్రాకల, రంజిత, యాదమ్మ, వెంకటమ్మ, గంగ మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.